# TELUGU JYOTHI

*A Literary Magazine from*
*The Telugu Fine Arts Society, Inc.*

ఎనిమిదవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనపు ప్రత్యేక సంచిక




[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

JULY 1991

Address Correction Requested

Soon in Visakhapatnam!

# A property so exclusive you could compare it to a rare diamond!



తెలుగు వారి కోసం,
వారి అవసరార్థం,
ప్రత్యేకంగా, సంశోభితంగా
......

**A perfect setting for gracious living.**
Located atop Krupa Hills at Waltair Uplands in Visakhapatnam, Seashells has created a perfect setting for gracious living.

Stepping out of your door at Seashells will be like stepping into the luxurious environs of a country club. Where you can enjoy splendid recreational facilities like swimming, tennis, jogging, gym work-outs and more.

**A choice of living units**
Seashells offers both Row Houses and Apartments with different areas and plans. A total of 204 living units are available. Most of the Apartments offer a breath-taking view of the sea.

**The living units: Architectural masterpieces.**
The living units will be functionally efficient and aesthetically pleasing.

The goal of the architects and builders of Seashells is to make it a landmark in Visakhapatnam and possibly in the country.

**Facilities:**
- Adequate guest car park.
- Service shops,laundromat, general grocery, vegetable and fruit stalls, flour mill,etc.
- Maintenance Workshop.
- Large party plot for religious and cultural functions.
- Club House.
- Swimming Pool.
- Children's Park.
- Tennis Court
- Jogging Track.
- Landscaped green pockets with sit-outs and walk-arounds.
- Dish Antenna.

For people who look for a rare diamond amongst the millions of real estate properties in the country, Seashells will be a valuable find.



## Seashells

### Atop Krupa Hills

- Fire safety and fire fighting facilities.
- Garbage chutes for waste disposal.
- Adequate water supply - Tubewell and Municipal water.
- Gymnasium.
- Creche.
- Ownership covered cark park
- Provision for Telecommunication system.

Promoters : **Ugesh & Madhav Builders Pvt. Ltd.**
Registered Office: 1. C Century Plaza, 560 - Anna Salai, Madras-600 018. Cable : KRUPA Phones : 457101, 457415, 457220 Fax : (91) 44-458354.
Vizag Office : No. 11-2-1, Waltair Uplands, Visakhapatnam-530 003. Cable : KRUPA Phone : 66264
Architects DESIGN PLANNING SERVICES, 51/A, Thakorebaug Flats Annexe,Navrangpura, Ahmedabad-380 009.
USA Office: Dr. Kidambi Raghunath, President, International Prod. & Tech. Exchange, Inc.
1 Wood Lake Drive, Piscataway, NJ 08854-5110, Phone: (908) 463-0876, Fax: (908) 463-0876.

"రోజీ స్నానం చేసి రా!"

"రోజీ మేడమీద నా చెప్పులు మర్చిపోయాను తీసుకురా?"

"రోజీ తోటమాలి వచ్చేడేమో చూసిరా!"

"రోజీ టేప్ రికార్డరు ఆన్ చెయ్యి!"

"రోజీ! వీరయ్యను పిలువు."

"రోజీ ఇక నువ్వెళ్ళి ఆ కుర్చీలో కూర్చో."

యజమానురాలి ఆజ్ఞలకు తోకాడించుకుంటూ, చలాకీగా, తెల్లగా మెరిసిపోతున్న కుక్క రోజీ విన్యాసాలను వింతగా, ఆనందంగా తిలకిస్తూ, మనసులోనే మహిళా మండలి ప్రెసిడెంట్ శ్రీమతి మాలతీదేవిగారి క్రమశిక్షణకు ఆశ్చర్యపోతూ సోఫాలో కూర్చుని అల్పాహారాన్ని సేవిస్తున్నారు నలుగురు మహిళా మండలి సభ్యురాళ్ళు.

సభ్యురాళ్ళు, మాలతీదేవితో ఏదో కార్యక్రమ నిర్వహణకై నిధుల సేకరణ నిమిత్తం చర్చిస్తున్నారు.

మాటల మధ్యలో ఏదో వ్రాసి, నచ్చక నలిపి పారేసిన కాగితాన్ని రోజీ వచ్చి తీసుకెళ్ళి డస్ట్‌బిన్‌లో ఎవరూ చెప్పకుండానే పారేసింది. అతిథుల్లో ఒకామె చేతినుంచి జారిన చికెన్ పకోడాను, క్రింద పడిన వెంటనే రోజీ పరుగున వచ్చి నోట కరచి, తింటుందేమోనన్న ఆలోచనను బద్దలుకొట్టి, ఆ చికెన్ పకోడాను కూడా నోట కరచి తీసుకెళ్ళి డస్ట్‌బిన్‌లో పడేసింది.

## క్రమశిక్షణ

నలుగురు అతిథులు ముక్కు మీద వ్రేళ్ళు వేసుకోకుండానే నోరు ఆవులించి ఆశ్చర్యపోయారు.

"అవునండీ! చాలా క్రమశిక్షణతో పెంచాను, మా రోజీని" గర్వంగా నవ్వుతూ చెప్పింది మాలతీదేవి.

"టింగ్...... టింగ్..." కాలింగ్‌బెల్ మ్రోగింది.

కేరింతలు కొట్టుకుంటూ మాలతీదేవి ముద్దుల కొడుకు, కూతురు కాన్వెంటు నుంచి వచ్చారు. వస్తూ రావడంతోనే సోఫాలో వున్న అతిథుల్ని నెట్టుకుని మధ్య చతికిలపడి -

"కొత్త ఆంటీల్లా వున్నారే!? నల్ల ఆంటీ!! లావు ఆంటీ!! బక్క ఆంటీ!! పళ్ళెత్తు ఆంటీ!" అని పళ్ళికిలించి వర్ణించారు.

"అన్నీ తినేసారా!? మాకేమన్నా మిగిల్చారా లేదా??" వాళ్ళు తింటున్న ప్లేటుల్లోని చెరొకటీ తీసుకుని తింటూ ప్రశ్న.

తింటున్న ఎంగిలి చేతులతోనే షూస్ విప్పి, మూలకు గిరాటు వేసి, సాక్సు తీసి టీపాయ్ మీద విసిరి, పుస్తకాల సంచులు మాసిన బట్టల మూటల్లా క్రింద దొర్లించి, బిక్క చచ్చి చూస్తున్న మాలతీదేవి మీదకు ఎగబ్రాకి "మమ్మీ! ఎవరీ కొత్త ఆంటీలు, చందాల కోసమేనా వచ్చారు"-ఎంగిలి , జిడ్డు చేతుల్ని మాలతీదేవి పట్టుచీరకు తుడుస్తూ.....అప్పటి వరకూ ప్రశాంతంగా, క్రమశిక్షణకు గుర్తింపుగా రోజీతో గడిపిన అతిథులకు పిల్లలొచ్చిన తరువాత క్రమక్రమంగా ఏ మాటల శిక్షల్ని ఎదుర్కోవాలోనని భయం... భయంగా చూస్తున్నారు.

"క్షమించండి. వీళ్ళు వాళ్ళ నాన్నగారి పెంపకంలో పెరిగారు. క్రమశిక్షణ లేదు" అని ప్రస్తుతానికి గండం గట్టెక్కడానికి మాలతీదేవి అబద్ధం చెప్పక ఏం చేస్తుంది!

-కోకా సాయి


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj

The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372




*While You Are in India Visit:*
JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


తెలుగు కళా సమితి, తెలుగు జ్యోతి ఎనిమిదవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము ~~నకు~~ జయప్రదం కావాలని కోరుతున్నవి



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

సంపుటి:8 జూలై '91 సంచిక: 7

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

**తెలుగు కళాసమితి**



**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Srilata Rao - Shah
(718) 720-5632

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మామాట

ఈ ప్రత్యేక సంచికను ప్రత్యేకంగా ప్రచురించవలెనను ప్రయత్నం సమయము దొరకక సఫలీకృతం కాలేదు. ఆంధ్రప్రదేశ్‌లో VISION PUBLISHERS నుండి TRIAL basis మీద తెలుగు Software తీసుకు వచ్చాము. ఈ సంచికను దానితో ప్రచురిద్దామని. కానీ కుదరలేదు. ఆంధ్రజ్యోతి, తిరుమల-తిరుపతి దేవస్థానం వారు, ఉదయం మొదలగు పత్రికలన్నీ ఈ Software నే వుపయోగిస్తున్నారు. ఇది IBM compatible. వచ్చే నెల నుండి దీన్ని ఉపయోగించుకోగలము.

నేను బుధవారం రాత్రి 10.30 గంటలకు బస్సులో పని నుంచి వస్తుంటే రాజీవ్ హత్యను గురించి తెలిసింది. దారుణమైన పరిస్థితి. ఆయన ఆత్మకు శాంతి చేకూరు గాక.

భారతంలో మొట్టమొదటిసారిగా దక్షిణాది దేశస్థుడు, అందులో తెలుగువాడు శ్రీ పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రి కావడం మన తెలుగువారు గర్వించదగ్గ విషయం. ఆయనకు మా తె.క.స. తరఫున అభినందనలు పంపడమైనది.

ఇట్లు
రఘునాథ్

## విషయసూచిక


1. క్రమశిక్షణ.. కథ... కోకా సాయి ... 3
2. మామాట ... 4
3. ఆమె... సంధ్యా లక్ష్మణ్ . కథ ... 5,6,7
4. ఉగాది పోటీ ఫలితాలు ... 7
5. 20 QUESTIONS ... 9
6. ప్రమోషన్... కథ... సి. నరసింహాచార్యులు .. 11,12,13
7. మృత్యువుతో పరిచయం.. గేయం.. పి.వి.వి. 15,16
8. 'టెలుగూస్'... కథ.. దేవరకొండ గంగాధర రామారావ్ ... 17
9. మనిషి - అతి మనిషి .. గేయం... ఆరుద్ర ... 19
10. అన్నమాచార్య కీర్తనలు... ఓటిమోన్ ... 20
11. NEWS ... 20
12. FROM THE PRESIDENT ... 21
13. ANDHRA NATYAM .. NATARAJA RAMKRISHNA .. 22
14. PERINI THANDAVAM .... " .... 23,24,25
15. MATRIMONIAL ... 26
16. గోర్కీ పాత్ర ...కథ.. డా. వి. చంద్రశేఖర్. 27,28,29
17. ఎందుకంటే ... కథ.. జి. భవానీ రమణ. 29,31
18. TAXES .... DAMA ... 33
19. ఎవరిని అంటాను.. పి.ఎస్.ఆర్. సూర్యప్రకాశరావు ... 35
20. ఒక సారాంశం కోసం.. పాపినేని శివశంకర్ ... 35
21. ANSWERS TO 20 QUESTIONS ... 37
22. ACKNOWLEDGEMENTS ... 38


అట్టమీది బొమ్మ: "తురగా చలం" - బొంబాయి. TANA సమ్మేళనమునకు ప్రత్యేకంగా చలం గారు ఈ బొమ్మ వేశారు. తెలుగు యువతి రంగోలీలో తెలుగులను అమెరికాలో ఆహ్వానిస్తున్నది.


**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.



The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

న్యూజెర్సీ తెలుగు కళాసమితి 'ప్రజాపతి' ఉగాది కథల పోటీలో
(రూ. 1000/-లు) మొదటి బహుమతి పొందిన కథ

# ఆమె

— సంధ్యా లక్ష్మణ్.

## ఆ తలుపులు తెరుచుకోవు.

పెద్ద లారీలో సామాను దిగడంతోపాటు అప్పుడప్పుడూ ఆ ఇంటి తాలూకు ఒకరో అరో కనిపిస్తుంటారు.

ఆమె మాట్లాడదు. ఆమె అసలు బయటకు తొంగి చూడదు.

మేం రాకముందున్న పరిస్థితి అది. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది - అసలు అలా ఉండడం ఎలా సాధ్యం అని.

అయితే సాధ్యమే అని నా అనుభవం చెప్పింది.

ఇదివరకటిలా కాకపోయినా ఆ గది తలుపులు ఎక్కువభాగం మూసే ఉంటాయి. ఒక్కోసారి పక్కపక్కనే ఉంటూ వారం రోజుల వరకూ మాట్లాడుకోవడం కుదిరేది కాదు. ఓ రకంగా మా చుట్టుపక్కల చాలామందికి ఆమె పట్ల ఓ రకమైన కోపం. అసలు ఆమె ఉద్దేశ్యం ఏమిటి? ఎందుకని బయటకు తొంగి చూడదు? ఆడవాళ్ళతో మాట్లాడడానికి కూడా ఆమెకు అభ్యంతరాలేమిటి?

నిజంగానే ఆమె చాలా క్లుప్తంగా మాట్లాడతారు. ఒక్కోసారి వెనుక నుండి తరుముకు వస్తున్నట్టుగా హడావిడిగా మాట్లాడి వెళ్ళిపోతుంది. ఇంకోసారి నన్నసలు 'స్త్రీ'గానే భావిస్తున్నట్టుండదు.

ఆమెలోని రకరకాల స్థితులు చూశాక ఆమె మీద నాకు కోపం కలగలేదు. ఆమె కూడా ఓ స్త్రీ. ఆవిడకుండే ఇబ్బందులు ఆవిడకుంటాయి. తను స్వేచ్ఛగా మాట్లాడకపోవటం వెనక ఏ కారణాలున్నాయో! ముందు వాటిని అర్థం చేసుకోవాలి కదా. అందుకే నేను అలాంటి ప్రయత్నం చేశాను.

వాళ్ళే కులమో నాకు తెలియదు. నాకెప్పుడూ అలా అడగాలనిపించదు. అంతకుమించి తమ విషయాల గురించి చెప్పటానికి ఆమె ఇష్టపడదు. అన్ని విషయాల్లోనూ అలా ఉంటే అర్థం చేసుకోవచ్చు. కొన్ని కొన్ని విషయాలు ఎంత దాచుకుందామన్నా ఆవిడ నోటి నుండి బయటకొస్తాయి.

వాళ్ళకు చెందిన వారందరూ విదేశాల్లో ఉన్నారు. వీళ్ళు కూడా త్వరలో వెళ్ళిపోతున్నారు. ఈ విషయాలు నేను తెలుసు కోవటానికి చాలా కాలం పట్టింది. ఆమె క్లుప్తంగా మాట్లాడే మాటల్లోని గర్వమూ, అతిశయమూ కూడా నేను గుర్తించాను.

మొత్తంగా ఆమె తన అలవాట్లు చూసి గర్వపడుతూంది. ఈ ప్రపంచంతో సంబంధం లేకుండా తను స్వతంత్రంగా బతుకు తున్నాననుకుంటుందామె. నాకంతకంటే ఆశ్చర్యం కలిగించిన విషయం మరొకటుంది.

ఆమెకు తమ కుటుంబ గురించి తెలియటం ఇష్టం లేదు. అయితే చుట్టుపక్కల జరుగుతున్న విషయాలన్నీ ఆమెకు కావాలి. ఆమెలోని ఈ కోణం నాకు ఎంతకూ అర్థం అయి చావలేదు.

అంత ఆరాటం వున్నప్పుడు తలుపులు మూసుకోవటం ఎందుకు? అందరితోనూ స్నేహ పూర్వకంగా వుండవచ్చుగా అనిపించింది. ఎప్పటికప్పుడు బలవంతంగా నిగ్రహించు కుంటున్నానుగానీ నాకయితే ఆమె ముఖాన ఇలా చెప్పాలని పిస్తుంటుంది.

"మీరు గర్వపడాల్సినంత గొప్ప విషయం కాదు. మీరు అలా ఆ గదుల్లో మగ్గిపోవటం స్వేచ్ఛకు కాదు చిహ్నం - బానిసత్వానికి!" అని. అయితే నేనలా ధైర్యం చేయలేకపోయాను. అందుకు కారణం ఒకటే. రేపటి నుంచి నాతోనూ మాట్లాడదు. రెండవది ఆమెకు కొన్ని స్థిరమైన అభిప్రాయా లున్నాయి. మరి ప్రపంచాన్ని గురించి ఆమె ఆరాట పడడంలో అర్థం ఏమిటి? ఏమైనా కావచ్చు. నేననుకుంటున్నది మాత్రం ఇది.

ఆమె ఎంతో బలవంతంగానో, లేదా ఎంతో సంతోషంగానో ఆ గది గోడల నడుమ జీవించవచ్చు. అయినా మనిషిగా తన సహజ స్పందనలను కోల్పోలేదు కదా!

అందుకే ఆమెకు ఇతరుల గురించి అంత ఆరాటం.

పరిశీలించిన కొద్దీ ఇంకా కొన్ని విశేషాలు నాకు అర్థమౌతూ వచ్చాయి.

'ఆంధ్రజ్యోతి' వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో నా కథకు మొదటి బహుమతి లభించిందని తెలుసుకున్నాక ఆశ్చర్యం, సంతోషంతోపాటు భయం కలిగింది. ఇంతకు ముందు 'వనిత' మాసపత్రిక వారు నా రెండు కథలకు బహుమతి ఇచ్చారు. 'ఈ వారం కథ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురింపబడుతున్న రచనలను పాఠకులూ, సాహితీ లోకం ఎంత శ్రద్ధగా గమనిస్తాయో చూశాక ఈ బహుమతి భయాన్నే కలిగించింది. ఇది నన్ను మరింత బాధ్యతగా రాయటాన్ని కర్తవ్యంగా వుంచింది.



ఈ గౌరవాన్ని నా కందించిన సంపాదకులకూ, 'ఆంధ్రజ్యోతి' వారపత్రికకూ, హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు.

వాళ్ళలో ఆచారం అది. గడపదాటి బయటకు రాకూడదు. అయినా కూడా అలాంటి ఆచారాన్ని బ్రద్దలు చేసి విదేశాలకు వెళ్ళారు కొందరు. ఇక్కడ ఆమె మాత్రం ఆ ఆచారం చాలా గొప్పదిగా నమ్ముతుంది. అంతేకాదు తమ సంస్కృతి పట్ల ఆమెకు గర్వంగా కూడా ఉంది. మరి ఆమె తన ప్రవర్తన గురించి ఎప్పుడైనా విశ్లేషించుకుందా?

విశ్లేషించుకుంటే తనకు తన బలహీనత ఏమిటో అర్థం అయ్యేది... ఆమె అలాంటి ప్రయత్నం చేయదు. నాకెప్పుడైనా అలాంటి ప్రయత్నం చేయించుదాం అనిపించినా ముందుకు వెళ్ళలేక పోతున్నాను.

ఇక్కడ కొంచెంసేపు ఆమెను గురించి ఆపి చుట్టుపక్కలవారి విషయానికొస్తాను. ఆమె బయటకు వస్తుందా రాదా అనేది ఆమె వ్యక్తిగత విషయం. ఆ విషయానికి ఎందుకంత ప్రాముఖ్యం ఇవ్వాలి? పోనీ ఆమె నిజంగానే చాదస్తంతోనూ, బానిస భావాల్తోనే వుందనుకుందాం. మరి వీళ్ళంతా మంచి భావాల్తో ఉన్నారా? లోకంలో జరుగుతున్న వాటినన్నింటినీ సరిగ్గా అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారా? ప్రతి విషయం మీదా తమ అజ్ఞానాన్ని అంతగా ప్రతిబింబించాలా?

ఇవేమీ ఆలోచించరు.

తాము ఆవిడకంటే ఎదిగామనుకుంటారు. లేదా ఆమె 'గర్వాన్ని' చూసి కోపం తెచ్చుకుంటారు. వీళ్ళందరూ ఇంతకుమించిన ప్రపంచం ఉందంటే అంగీకరించరు. ఎంతసేపూ చీరలూ, నగలూ, మేడలూ తప్పితే, తమ స్టేటస్ గురించి తాము చెప్పుకోవటం తప్పితే తమ జీవితంలో ఏయే బలహీనతలు సుడులు తిరుగుతున్నాయో ఆలోచించరు.

వీళ్ళందర్నీ కూడా పిలిచి నాకు చెప్పాలని పిస్తుంటుంది.

"మనం చాలా దారుణంగా బతికేస్తున్నాం. ముందు మనకున్న మంచి అలవాట్లు ఏమిటో పరిశీలించుకుందాం" అని.

ఫలితం గురించి చెప్పనవసరం లేదు. ఈ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే ఎక్కడికక్కడ రాజీలు తప్పవేమో... ... అదలా వుంటే... నాకు ఆశ్చర్యం కలిగించిన అంశం ఇంకోటుంది. మా పక్కింటావిడ ఎవరికన్నా మంచినీళ్ళు ఇస్తే... ఆ పాత్రలో, గ్లాసులో, కప్పులో అలా వాకిట్లో పడుండేవి. మొదట్లో మర్చిపోయారేమో అనుకునేదాన్ని. అలా దుమ్మూ, ధూళితో నిండిన వాటిని తిరిగి ఎప్పుడో కడిగేవారు. నాకు చాలా జాలి కూడా కలిగేది. అసలు అలాంటప్పుడు 'టీ'గ్లాస్, మంచినీళ్ళుగానీ ఎందుకివ్వాలి?

ఓ పక్కనుండి ఆధునికత తెస్తున్నవన్నీ, అనుభవించాలి. మనుషుల శ్రమల్తో వస్తున్న వాటిని అనుభవించడానికి అభ్యంతరం లేదు. ఎటొచ్చీ గుర్తించటానికే.



ఆమెలోని విభిన్న కోణాలు చూశాక నేను అర్థం చేసుకుందొకటే.

మనిషి దగ్గర డబ్బనేది ఉంటే, తమ అహాన్నీ, అజ్ఞానాన్నీ, బానిసత్వాన్నీ చూసి కూడా మురిసిపోవచ్చు. గర్వపడవచ్చు.

ఇదంతా ఇలా ఉంటే ఆమె నన్ను "టీ తాగుదాం" అంది.

నిజం చెప్పొద్దూ... ఆ మాటలు ఆమె అనగలగడం నేను సాధించిన ఘన విజయంగా భావించాను. ఆమెకి కూడా సహజమైన స్పందనలు ఇంకా అణగారి పోలేదనే విషయం తెలుసుకుంటున్న కొద్దీ నాకు సంతోషం కలిగింది.

"సరే... నేను తయారు చేసుకొస్తాను" అన్నాను.

"కాదు నేను చేస్తా" నంటూ ఆమె వెళ్ళి రెండు కప్పుల్లో టీ తెచ్చింది. టీ తాగుతుంటే ఆమె కబుర్లు చెప్పింది. ఆ తర్వాత ఆమె ఎందుకో లేచి లోపలికి వెళ్ళింది.

నేను కప్పు కడిగి ఇద్దాం కదా అని లోపలకు తీసుకు వెళ్ళాను. కడిగి పక్కనుంచాను ఇద్దామని.

అప్పుడే గేటు చప్పుడైంది. అది వాళ్ళ గేటు. వాళ్ళ పనిమనిషి వచ్చాడు. నేను తిరిగి నా పనిలో మునిగి పోయాను. ఎవరో పిలిచినట్లుంటే వెళ్ళాను. పనిమనిషి నిలబడి ఉన్నాడు.

"ఏం కావాలి?" అన్నాడు.

"కప్పుందంట గదమ్మా"

"అవును" అంటూ తీసుకువెళ్ళి ఇచ్చాను.

అతను వెళ్ళిపోయాడు.

ఆ క్షణం నాకెందుకో అనుమానం వచ్చింది. గబగబ బయటకు వెళ్ళాను.

ఓ మూలన నిలబడి చేతుల్లో కప్పు ఉంచుకొని, తల వంచుకొని టీ తాగుతున్నాడు.

నా మానసిక పరిస్థితిని ఊహించుకోవాల్సిందే తప్పించి వివరించటం కష్టం.

అంటే... అంటే... నాకు కూడా ఆ కప్పుతోనే ఇచ్చింది.

బహుశా నేను కడిగి ఇవ్వకుంటే ఓ వారం రోజులు అలానే ఉంచేదేమో...

తెలుసుకుంటున్న కొద్దీ ఆవేశం రగులుతూంది... ఈ విషయం ఆయనకు చెప్పాక నవ్వుతూ ఓ మాట అన్నారు.

"నిన్ను చూస్తే జాలేస్తుంది" అని

"ఎందుకు?" అన్నాను.

"నిన్నునువ్వు ఎందుకంత ప్రత్యేకంగా భావించుకుంటున్నావు? అతనికంటే నువ్వేం గొప్పదానివి కాదు కదా" అని.

నిజం...

నా కళ్ళు తెరుచుకుందప్పుడే.

ఈ అవమానం నాది కాదు... అతనిదీ కాదు.

మనిషికి మనిషి చేస్తున్నది... తనకి తాను చేసుకుంటున్నది.

ఏది ఏమైనా ఆమెకు నేను జవాబు చెప్పి తీరతాను.

ఆమె ఏమనుకున్నా సరే.

అంతకంటే నాకు లభించిన గుణపాఠం వేరే

# ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

## తెలుగు కళాసమితి, న్యూజెర్సీ

సంయుక్తంగా నిర్వహించిన

## కథలు, కార్టూన్ల పోటీ ఫలితాలు

పోటీలో మొదటి బహుమతికి (రూ.1000/-) ఎంపికైన కథ

ఆమె - సంధ్యాలక్ష్మణ్ (పి.జానకి, ఏలూరు)

రెండవ బహుమతికి (రూ.700/-) ఎంపికైన కథ

ప్రమోషన్ - సి.నరశింహాచార్యులు (సి.నరశింహాచార్యులు, మదనపల్లి)

మూడవ బహుమతికి (రూ.400/-) ఎంపికైన కథ

గోర్కీ పాత్ర - డాక్టర్ వి.చంద్రశేఖర్, గుంటూరు

300 రూపాయల బహుమతికి యోగ్యమైనవిగా ఎంపికైన ఆరు కథలు

పారిస్ కుక్కపిల్ల - పసుపులేటి మాధవరావు, హైదరాబాద్

ఏరుదాటాక - పిసిశెట్టి శ్రీనివాసరావు, ఒంగోలు

మచ్చుకో జీవితం - మోహన్, ఖరగ్‌పూర్

ఎందుకంటే - జి.భవానీరమణ, సికింద్రాబాద్

అమ్మ - జె.స్వర్ణలత, రాజమండ్రి

ట్రీట్‌మెంట్ - శ్రీధర శ్రీరామకృష్ణ, తిరుపతి

150 రూపాయల బహుమతికి ఎంపికైన ఆరు కథలు

రాతివనం - సలీం, హైదరాబాద్

''ఆడపిల్లనే కంటాను'' - ఎస్.కె.నాగేశ్వరరావు, పెనుగొండ, ప.గో.

'నస్త్రీ...' - కె.కృష్ణకుమారి, రాజమండ్రి

తను మనిషి కాదా? - ఎస్పెస్జీ, కందుకూరు

మాతృత్వం - జి.లక్ష్మి, హైదరాబాద్

సంసార జ్ఞానం - ఎం.వి.బి.వినాయకశర్మ, విజయవాడ

75 రూపాయల పారితోషికానికి ఎంపికైన 8 కార్టూన్లు ఈ క్రింది వారివి

మానస (వరంగల్), ఎస్.రామనరసింహం (సరసి, హైదరాబాద్), ఎ.వి.మోహనగుప్తా (విజయవాడ), విజయశ్రీ (గోనెగండ్ల), గౌతమ్&బొబ్బిలి (ద్రాక్షారామం), ఎక్కలదేవి (రాజాపేట), షేక్ బాబ్జీ (మాట్రేరు), రవీంద్ర (విజయవాడ)

విజేతలకూ, పోటీలో పాల్గొన్నవారికీ 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక అభినందనలు తెలియజేస్తున్నది. పైన ప్రకటించిన కథలూ, కార్టూన్ల విషయంకాక, మిగతా వాటిని గురించి మమ్మల్ని అడుగుతూ ఇబ్బంది పెట్టవద్దనీ, పోటీకి పంపిన వాటిని తిప్పి పంపలేమని ముందే తెలియజేసుకున్నామనీ, మరోసారి గుర్తుచేస్తున్నాము.

ఎంపిక కాని కథలనూ కార్టూన్లనూ ఆయా రచయితలూ, కార్టూనిస్టులూ ఇతర పత్రికలకు నిరభ్యంతరంగా పంపుకోవచ్చును.

— ఎడిటర్



ఉంది.

ఈ ప్రపంచాన్ని గురించి నా అంచనాలు సరే...

నా గురించేమిటి?

ముందు నన్ను నేను సంస్కరించుకోవడం నాకే కాదు, ఈ సమాజానికీ మేలు చేస్తుంది ●



**పూలు - చివాట్లు**

''నిన్న మా ఆవిడకి పూలు తీసుకెళ్తే గట్టిగా చివాట్లు పెట్టిందిరా'' అన్నాడు

''మీ ఆవిడకేమైనా పిచ్చా?'' అడిగాడు సీతాపతి.

''పిచ్చో, పాడో. నేనిచ్చిన పూలలో ఓ హేర్‌పిన్ వుందట.''

—ఎస్.జి. శేషాద్రి, పావగడ

తె.క.స. కార్టూన్ల పోటీలో బహుమతి పొందినవి.






ITS

**Independent Travel Services**

**We Handle:**

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant

**MOVIE TIME**

42-92 Main ST., FLUSHING, N.Y. 11355

**718 539 2214**

**ORIGINAL**

TELUGU MOVIES

WE DO CONVERSION:

**PAL ⟷ NTSC**

**WITHOUT COLOR DROP**

WE CARRY

TAMIL, MALAYALAM & KANNADA
ALSO

**WE SHIP BY U.P.S.**

YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

**PACIFIC CONTRACTS, INC**

* **Imports/Exports**
* **Offshore Manufacturing**
* **Offshore Film Production**

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**

RK VIDEO DUB
PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**
**DIGITAL SYSTEM**
**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")**

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
**(718) 639-2881 • 1-800-734-0880** (Within N.Y.S.)
**1-800-851-8514** (Outside N.Y.S.)

Or visit any of our following locations

**QUEENS:** R.K. VIDEO DUB. INC at SAM & RAJ
37-08 74th St., Jackson Heights, NY 11372 **(718) 803-1013. Ask for LILU**

**MANHATTAN:** 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001
**(212) 213-8457** 11AM-5PM

**BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP**

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue, on any one particular subject.
This month's subject is ATLANTA, the capital of Georgia, the site of our 8th TANA Conference in this month. The Editorial staff of Telugu Jyothi felt that this is the most appropriate subject for this month, honoring the selection of Atlanta as the center for this TANA Conference. Atlanta has a metro population of approximately 2.5 mil people, and is at about 1000' above sea level. There are many things to see in and around Atlanta, it has a big modern airport, modern subway system and what not-everything, any modern city requires. Now the questions :

1. What are the former names of Atlanta ?
2. What is the telephone area code of Atlanta ?
3. What is the name of the subway system of Atlanta ?
4. What is the name of Atlanta's main airport ?
5. Atlanta is the center of which famous world news ?
6. Something special is there in 'Six Flags' amusement park in Atlanta. What is it ?
7. Name some world famous people who came from Atlanta.
8. "Stone Mountain" in Atlanta. What is so special about it ?
9. Atlanta is the birth place of Coca Cola. Where exactly is it ?
10. What is so special about "Underground Atlanta" ?
11. In 1973, Atlanta made history. In what way ?
12. Atlanta is headquarters for...
13. How big is Atlanta's zoo (number of animals, etc)?
14. Is Atlanta connected by Amtrak ?
15. Does Atlanta have a steam locomotive service at least ?
16. What is the name of the area in Atlanta underground that "rarely sleeps" ?
17. Why is Atlanta called "Peachtree City" ?
18. Within about 150 miles of Atlanta, which city has a very good number of Telugu families ?
19. How far is Atlanta from New York ?
20. Which famous novel is associated with Atlanta ?

[Answers : Pg.37]
For answers please see page

You think Atlanta residents can answerall the above 20 questions correctly? I bet the odds are 100 to 1!!!

**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles
Chains
Rings
Coins
Bars
Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi Korapati**

•Latest Designs
•Reasonable Price
•Excellent Workmanship
•Guaranteed Quality

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

◆ న్యూజెర్సీ తెలుగు కళాసమితి 'ప్రజాపతి' ఉగాది కథల పోటీలో
రూ. 700/-లు ద్వితీయ బహుమతి పొందిన కథ

సి. నరసింహాచార్యులు

అది ఆ ఊళ్ళో వున్న అతి చిన్న న్యాయస్థానం. గడియారం పది గంటలు కొట్టి అరగంట గడిచేసరికి, రకరకాల మనుష్యులతో - రకరకాల కేసులతో కోర్టు వాతావరణం అలముకుంది.

పొట్టకూటి కోసం వళ్ళు అమ్ముకొని కుళ్ళిపోయిన దిక్కులేని భారత పౌరులు - వాళ్ళ రక్తాన్ని జలగలలా పీల్చుకొనే ఎర్రటోపీలూ — జేబులు కొట్టే చిల్లర దొంగలూ, దార్లు కాసే దోపిడి దొంగలూ - వాళ్ళ నోళ్ళు కొట్టే క్రూర ప్లీడర్లూ, పట్టపగలు నడి బజార్లో హత్యలు చేసే కిరాయి గూండాలూ, వాళ్ళకి దన్నుకాసే పెద్ద ప్లీడర్లూ —

ఇంకా ఎన్నో రకాలూ — వాళ్ళని వకీళ్ళకు తార్చి వాళ్ళ



ఫీజుల్లో కమీషను కొట్టే దళారులూ

జరిగింది జరగనట్టూ - జరగనిది జరిగినట్టు నిస్సం-

కోచం గానూ, నిర్భయం గానూ చెప్పే కిరాయి సాక్షులూ

తెలియనివాడిని కూడా బాగా తెలిసినవాడంటూ జామీను యిచ్చి విడిపించే స్థాయి స్యూరిటీలూ —

అది ఓ బంగారు గని. అందులో తవ్వుకున్న వాడికి తవ్వుకున్నంత! పై కోర్టు ...వీర్రులే పారలూ, పలుగులూ. పెద్ద పెద్ద బైండు పుస్తకాలు చూపించి, హత్యని ఆత్మహత్యగానూ, ఆత్మహత్యని హత్యగానూ నిరూపించి మేడలు కట్టిన ప్లీడర్లూ —

తల నరికాడని కేసు పెడితే, వాడికి అసలు తలే లేదని నిరూపించి, వేలూ లక్షలూ సంపాదించిన ఉద్దండులూ.

వాళ్ళకి వత్తాసు పలికే వాళ్ళ గుమస్తాలూ - వీళ్ళని చూసీ చూడనట్టుగా సైదోడుగా నిలిచే కోర్టు గుమస్తాలూ - ఇవన్నీ 'చూడలేను మొర్రో' అంటూ కళ్ళకి గంతలు కట్టుకొని గోడకు అతుక్కుపోయిన న్యాయ దేవతా ...

మట్కా కేసు నుండి మర్డరు కేసు వరకూ ఆ కోర్టుకే వస్తాయి. చిన్న కేసులను మాత్రమే విచారిస్తుంది ఆ కోర్టు. పెద్ద కేసులను బంగీలుగా కట్టి పెద్ద కోర్టుంకు పంపిస్తుంది, పెద్ద పోస్టాఫీసులా. ఆ చుట్టుపక్కల ఏ పెద్ద కోర్టులో నయినా ఏ కేసు పడవాలన్నా ఈ కోర్టు ద్వారానే వెళ్ళాలి. అందుకే అది ఏ నేరస్తులకయినా పుట్టిల్లు లాంటిది. అదీ ఆ కోర్టు ప్రత్యేకత.

అంతలో మేజిస్ట్రేటుగారు బెంచికి వచ్చి వట్టుగా 'పబ్లిక్ కోర్టు' అంటూ ఓ కేక విన్పించింది. బయట జనం లోపలకు ఎగబడ్డారు. కుర్చీలు లాగిన చప్పుళ్ళు — కాకీల సెల్యూట్లు — వకీళ్ళ నమస్కారాలు — పార్టీల దండాలు— అన్నీ పూర్తి అయ్యాయి.

కోర్టులో పాతకాలంనాటి ఫ్యాన్ చప్పుడు తప్ప హాలంతా నిశ్శబ్దం అలుముకుంది. కేసు నెంబర్లూ, ముద్దాయిల పేర్లూ బెంచి గుమస్తా చెపుతూంటే బిళ్ళ బంట్రోతు పిలుస్తున్నాడు.

"సి.సి. నూట మూడూ బై ఎనభై తొమ్మిది - మైఖేల్ జానీ" అని బెంచి గుమస్తా చెప్పగానే, బిళ్ళ బంట్రోతు మూడు సార్లూ పిలిచాడు. పాతికేళ్ళు దాటుతున్న ఓ యువకుడు కోర్టు బయట చెప్పులు విడిచి, బయట నుంచే నమస్కరించుకుంటూ బోనులోకి వచ్చి పొందికగా నిల్చున్నాడు. మనిషిలో కంగారూ, గాభరా కన్పిస్తున్నాయ్ —

"ఏమిటి ఈ కేసు?" కొత్తగా చార్జీ తీసుకున్న మెజిస్ట్రేటుగారు అడిగారు.

"నాలుగు నెలల క్రితం నడి రోడ్డులో అప్పారావనే మొదటి సాక్షిని కత్తితో పొడిచి స్వల్పంగా గాయపర్చాడు. సింపిల్ హర్ట్స్ విత్ డేంజరస్ వెపన్" అన్నారు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

"కేసులో విచారణ పూర్తయిందిగా — ఇంక ఆర్గ్యుమెంట్స్ చెప్పండి" అన్నారు కోర్టువారు.

"యువరానర్ — ఈ కేసులో దెబ్బలు తిన్న మొదటి సాక్షి సాక్ష్యం తప్పితే, మిగతా సాక్షులు ఎవ్వరూ కేసుకు సపోర్టింగ్‌గా చెప్పలేదు. ఈ ముద్దాయి ఓ కిరాయి రౌడీ. వాళ్ళ గ్యాంగ్ వాళ్ళే సాక్షులని భయపెట్టారు. యువరానర్ — ఇటువంటి కేసుల్లో సాక్షులు రారు. వచ్చినా సాక్ష్యం చెప్పరు. అందుకే నా మనవి ఒక్కటే. మొదటి సాక్షి సాక్ష్యం బట్టి ఇతనికి శిక్ష వేయవలసిందిగా కోరుతున్నా — లేకపోతే కిరాయి రౌడీలని అదుపు చేయడం చాలా కష్టం" అన్నారు పి.పి.గారు.

విస్సుమని లేచారు డిఫెన్సు లాయరు. "ఒక్క సాక్షి సాక్ష్యాన్ని నమ్మి శిక్షించమనడం చట్టానికే విరుద్ధం. ఇంకా సాక్షులు వున్నారని ప్రాసిక్యూషన్ చెపుతోంది. అయినా ఏ ఒక్క సాక్షీ మొదటి సాక్షిని బలపరచలేదు. ప్రాసిక్యూటరుగారు 'కిరాయి రౌడీ' అంటూ వ్యాఖ్యానించారు. కానీ అందుకూ సాక్ష్యం లేదు. అది కోర్టువారి మనసును నా క్లయింటుకు వ్యతిరేకంగా తిప్పే ప్రయత్నం. అందువల్ల, ముద్దాయి 'బెనిఫిట్ ఆఫ్ డౌట్'కి అర్హుడు కాబట్టి ముద్దాయిని విడుదల చేయాల్సిందిగా నా ప్రార్థన" ఏకధాటిగా చెప్పారు ముద్దాయి లాయర్.

మెజిస్ట్రేటుగారు ముద్దాయి కేసి చూశారు. చాలా పొందికగా, బేలచూపులు చూస్తున్నాడు. మనిషిలో రౌడీ లక్షణాలు ఏమీ కన్పించడం లేదు. చూస్తుంటే జాలి వేస్తోంది.

ఒంటరి సాక్ష్యం బట్టి శిక్షించడం న్యాయం కాదు. పైగా మిగతా సాక్షులు 'వాడి సాక్ష్యం తప్పు' అంటూంటే — ఆ సాక్ష్యాన్ని ఎలా నమ్మటం?

కోర్టువారు ఆ రోజంతా ఆలోచించి, మర్నాడు తీర్పు చెప్పారు, కేసు కొట్టివేస్తూ. ముద్దాయి పదేపదే నమస్కరిస్తూ బయటకు నడిచాడు.

"కిరాయి రౌడీగాడు తప్పించుకున్నాడు" పి.పి.గారు కోర్టుకు వినిపించనంత నెమ్మదిగా గొణిగారు. డిఫెన్సు లాయరు ముసిముసిగా నవ్వారు.

* * *

నెలలు గడిచాయి — చాలా కేసుల్లో తీర్పులు వచ్చాయి. దోషులు కొంత మంది తప్పించుకున్నారు. కొంత మంది నిర్దోషులు యిరుక్కుపోయారు. ఎప్పటిలాగే ఆ రోజూ కోర్టు ఆవరణ కిటకిటలాడుతోంది. నేరస్తులూ — ప్లీడర్లూ — పోలీసులూ — జామీన్‌దార్లు — సాక్షులూ — గుమస్తాలూ — అలవాటుపడిన ప్రాణుల్లా అక్కడకు చేరారు.

ఇంతలోనే వచ్చి ఆగింది ఓ పోలీస్ వాన్. కొద్ది రోజుల క్రితం పట్టణం నడిబొడ్డున — పట్టపగలు — పబ్లిక్‌గా జరిగింది ఓ హత్య — చచ్చింది యిద్దరు — చంపింది ఒక్కడే! వాడే వీడంటూ ఆ వాన్లో తీసుకు వచ్చారు పోలీసులు.

జనం వేలంవెర్రిగా వచ్చారు, హంతకుడిని చూడడానికి! జనాన్ని అదుపుచేయలేక పోలీసులు నానా అవస్థా పడుతున్నారు. ఇంతలోనే ఓ అలవాటయిన అరుపు "పబ్లిక్ కోర్టు" అంటూ బయట సందడి కోర్టులోకి వెళ్ళింది.

కేసులు పిలవడం ఆరంభం అయింది. పిలిచిన వాళ్ళు లోపలకు వెడుతున్నారు. బయటకు వస్తున్నారు. ఆఖరి కేసు పిల్చారు —

"పి.ఆర్.సి. నాలుగూ బై తొంభై — మైఖేల్ జానీ" అన్నాడు బెంచి గుమస్తా. బిళ్ళబంట్రోతు ముమ్మారు పిలిచాడు అలవాటు ప్రకారం. 'వస్తున్నాడు' అంటూ హెడ్డు ఓ సంజ్ఞ పారేసి, వాన్ డోరు తెరిచాడు. మొదటగా నార్తు స్టార్ బూట్లు — తర్వాత మోకాళ్ళు — తర్వాత నడుం — తర్వాత తల — సినిమాలో పోష్ సోషల్ విలన్‌లా ఆ ఆకారం బయటకు వచ్చింది. ముద్దాయికి మూడు పదులు దాటలేదు. అమితాబ్ బచ్చన్ క్రాఫ్. రాజశేఖర్ మీసాలూ — చిరంజీవి గెటప్ — హోదా పెరిగిన ఉద్యోగిలా హుందాగా దిగాడు.

"మైఖేల్ జానీ — మైఖేల్ జానీ" అంటూ గుంపులో గుసగుసలు. గర్వంగా చుట్టూ వున్న జనం కేసి చూశాడు. చిందరవందర జుట్టూ — బొడ్డుదాకా గుండీలు విప్పిన బాగీ చొక్కా — దండల వరకూ మడిచిన చొక్కా చేతులూ — మెళ్ళో గొలుసూ — ఠీవిగా, పొగరుగా నడుముకుంటూ కోర్టు హాల్లోకి నడిచాడు.

మెజిస్ట్రేటుగారు తలెత్తి ముద్దాయి కేసి చూశారు. ముద్దాయి ఆయన కేసి నిర్లక్ష్యంగా చూశాడు. రెండు చేతులూ పాంటు జేబుల్లో పెట్టుకుని నిల్చున్నాడు. మేజిస్ట్రేటుగారికి ముద్దాయిని ఎక్కడో చూసినట్టుగా అన్పించింది. పాత కేసు జ్ఞాపకాలు ఆయన మనోయవనికపై నిలిచాయి. మెజిస్ట్రేటు గారికి చాలా ఆశ్చర్యం వేసింది.

పూర్వం, ఈ ముద్దాయే అతి చిన్న కేసులో వచ్చినప్పుడు ఎంత నమ్రత — అణుకువ — గౌరవం — భయం — కనిపించాయతనిలో! కోర్టు బయట జోళ్ళు విప్పాడు. కంఠం వరకూ గుండీలు పెట్టాడు. వచ్చిన దగ్గర నుంచీ వెళ్ళే వరకూ చేతులు మడిచి నమస్కరిస్తూనే వున్నాడు. ఎంత అమాయకుడో అప్పుడు —

కానీ ఇప్పుడూ! బొడ్డుదాకా బొత్తాలు పెట్టలేదు. దండల వరకూ చేతులు మడిచాడు. బూట్లు తొడిగాడు. మెడలో గొలుసు వేశాడు. మనిషిలో కోర్టు అంటే నిర్లక్ష్యం — ఏదో తెగింపు.

"ఈ కేసు విచారణకు జిల్లా కోర్టుకు పంపుతున్నా — ఏమన్నా చెప్పుకుంటావా?" కోర్టువారు సౌమ్యంగా అడిగారు. "అక్కడే చెప్పుకుంటా" సమాధానంలో పొగరు! కేసు పై కోర్టుకు విచారణకు పంపమని ఆర్డరు వేశారు —

ముద్దాయి మళ్ళీ వచ్చినంత దర్పంగా బయటకు నడిచాడు.

మెజిస్ట్రేటుగారికి ఆశ్చర్యం అలాగే వుంది. మహా అయితే మూడు నెలలు శిక్షపడే అతి చిన్న కేసులో ముద్దాయిగా వచ్చినపుడు ఎంతో నెమ్మది — అణకువా — కోర్టు అంటే గౌరవం — భయం, చూపెట్టాడు.

మరణశిక్షగానీ — జీవిత ఖైదుగానీ పడే మర్డర్ కేసులో ముద్దాయిగా వచ్చినపుడు ఇంత

నిర్లక్ష్యంగానూ, తెగింపుగానూ ఎందుకున్నాడు? పైగా వీడిలో ఈ గర్వం ఎందుకు తొంగి చూస్తోంది?

మెజిస్ట్రేటుగారికి అర్థం కాలేదు — కోర్టు హాలు ఖాళీ అయింది. మెజిస్ట్రేటుగారు వుండబట్టలేకపోయారు; పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని నెమ్మదిగా అడిగారు.

"ప్రాసిక్యూటర్ - వీడిలో యీ తేడాని గమనించారా? వీడు చాలా చిన్న నేరానికి ముద్దాయిగా వచ్చినపుడు భయం భయంగా వున్నాడు. నమ్రత, వినయం పుట్టిపడ్డాయి. కానీ ఇప్పుడు — మర్డర్ కేసులో ఎక్కడా నదురూ బెదురూ లేదు — చూశారా, చిత్రంగా లేదూ?"

ప్రాసిక్యూటర్ నవ్వాడు ఓ వేదాంతిలా —

"యువరానర్ — నేను తమకి అప్పుడే చెప్పా వీడు కిరాయి రౌడీ అని. చిల్లర మల్లర దొంగతనాలతో జీవితం ప్రారంభించాడు. అప్పుడు పోలీసులు లాఠీలు ఝుళిపించేవారు. వాడికి సాక్షులని తిప్పుకునే స్తోమత అప్పుడు లేదు. అందుకే కోర్టులంటే భయం. ఇప్పుడు వీడు కిరాయి గూండా. ఒక మెట్టు ఎక్కాడన్న మాట! పచ్చి నెత్తురు కళ్ళ చూస్తున్నా పోలీసులు వీడిపై పూర్వంలా లాఠీ ఝుళిపించలేరు. వీడి సహాయం కావలసిన పెద్దల అండదండలున్నాయ్ వీడికి. అందుకే ఏ మనిషీ సాక్షిగా రాడు - వచ్చినా చెప్పడు. వీడి సంపాదనా పెరిగింది. హోదా పెరిగింది. ఇప్పుడు వీడికీ ఓ గ్యాంగు.

"చిల్లర దొంగ నుంచి - కిరాయి రౌడీ - అక్కడ నుంచి కిరాయి గూండా - అలా తొండ ముదిరి ఊసరవెల్లి అవుతుంది! చూశారా జనాన్ని; సినిమా స్టారుకు మాదిరిగా వీడికీ 'స్టార్‌డమ్' పెరిగింది. అదీ వ్యక్తిలోని దర్పానికి కారణం — ఈ కోర్టు ఈ కేసులో వాడికి ఏ శిక్షా వేయలేదు, పై పెద్ద కోర్టు తప్ప. బహుశా అక్కడ కూడా శిక్ష పడకపోవచ్చు. ముందుముందు వీడు రాజకీయ నాయకుడూ, ప్రజా నాయకుడూ కావొచ్చు..." అన్నారు విషాదంగా ప్రాసిక్యూటర్. "ఇందుకు న్యాయ వ్యవస్థదే లోపమంటారా?" అడిగాడు మెజిస్ట్రేటు. ప్రాసిక్యూటర్ ఆయన ముఖంలోకి చూశారు. అందులో నిజాయితీ తప్ప నిష్కారం లేదు. "లోప మంతా న్యాయ వ్యవస్థదే అనలేము. సమాజంలో వున్న అన్ని లోపాల్నీ... అంటే అన్ని అవకాశాల్నీ ఉపయోగించుకుని వాడలా ప్రమాదకరమైన శక్తిని సంపాదించాడు."

ఇక మెజిస్ట్రేట్ మాట్లాడలేదు.

## 'ఆమె'లో ఏముంది?

న్యూజెర్సీ తెలుగు కళాసమితి 'ఆంధ్రజ్యోతి' సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన (రూ. 1000/-లు) 'ఆమె' కథ చదివి చాలా నిరుత్సాహ పడ్డాము. గతంలో ఎన్నడూ 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వార పత్రిక ఇటువంటి అనర్హ బహుమతిని ప్రకటించలేదు. రచయిత్రి 'సంధ్యా లక్ష్మణ్' ఆ కథ ద్వారా ఏం చెప్పదల్చుకున్నదీ తెలదు. కథా కథనం కూడా సరిగా లేదు. ఏ విధంగా చూసినా దీన్ని మంచి కథ అనలేము. పోటీలో పాల్గొన్న వందలాది కథల్లో కెల్లా ఇది ఉత్తమ కథ అంటే నమ్మలేకుండా వున్నాం. 'ఆంధ్రజ్యోతి' సంపాదకవర్గం (లేక న్యాయమూర్తులా?) ఇంత అనుచిత నిర్ణయం ఎలా చేసినట్లు? ఎందుకు చేసినట్లు?

— కె. సరళాదేవి, హైదరాబాద్.

## 'ఆమె'ను అభినందించాలి

'ఆమె' కథను యాదృచ్ఛికంగా చదివి చాలా ఆశ్చర్యపోయాను. అటువంటి కథ రాసేవాళ్ళు ఇంకా వున్నారా అన్నదానికంటే, అటువంటి కథను 'ఉత్తమ' కథగా గుర్తించే పత్రికలున్నాయా? అన్నదే నా ఆశ్చర్యానికి కారణం.

'ఆమె' కథ చాలా సాధారణంగా కనిపిస్తున్న అసాధారణమైన కథ. ఇప్పటి పత్రికల పాఠకులు ఈ (అ)సాధారణతని గుర్తిస్తారన్న నమ్మకం లేదు. ఆ విషయం నాకంటే బాగా సంపాదక వర్గానికే తెలిసి వుంటుంది. అయినా, సాధారణ పాఠకుల సాధారణ అభిప్రాయానికీ, అభిరుచికీ తలొగ్గకుండా ఈ కథను గుర్తించినందుకు 'ఆంధ్రజ్యోతి' సాహసానికి అభినందనలు.

నిరాడంబరమైన కథా కథనంతో 'ఓపెన్ మైండ్'తో వున్న ఈ కథలో కనిపించే సత్యాన్వేషణ, తాత్విక స్పర్శా పూర్తిగా సామాజికమైనది కావడం హర్షణీయం. 'ఆమె'లో 'ఈమె' కూడా వుంది. ఆమాటకొస్తే ఎక్కువగా 'ఈమే' వుంది. అది ఉత్తమ సాహిత్యానికుండవలసిన లక్షణం. 'ఆమె- ఈమె', 'అతను-ఇతను' ఇదేనదా ప్రపంచం. 'ఈమె- ఇతనూ' అంటే ఇక్కడ ఆత్మాన్వేషణ.

"నిన్ను నువ్వు ఎందుకంత ప్రత్యేకంగా భావించుకుంటున్నావు? అతనికంటే నువ్వేం గొప్పదానివి కాదు కదా!" అంటాడు 'ఈమె' భర్త. అప్పుడు గ్రహిస్తుంది. ఆ అవమానం తనదికాదు, అతనిదీ కాదు. మనిషికి మనిషి చేస్తున్నది. తనకి తాను చేసుకుంటున్నది. మనిషిని మనిషి అవమానించడమంటే తనని తాను అవమానించుకోడమే 'అస్పృశ్యత' కన్న 'అవమానత' ప్రధాన సమస్య ఇక్కడ.

ఈ విధంగా ప్రపంచంలో తనొక భాగంగా కాక, ప్రపంచమే తనుగా, తనే ప్రపంచంగా అర్థం చేసుకోగలిగిన 'ఆమె'ను అభినందించవద్దా?

— ఎస్.శంకర రామారావు, చిత్తూరు.

## 'ఆమె' అద్భుతం

22-3-91 ఉగాది సంచికలో ప్రచురించిన సంధ్యా లక్ష్మణ్‌గారి 'ఆమె' నిజంగా అద్భుతం. అంత చిన్న కథలో సరళమైన మాటలలో మాటగా తూటేలా రాసిన సంధ్యా లక్ష్మణ్‌గారిని అభినందించకుండా వుండలేక పోతున్నా. కథ చదువగానే మిగతావి వదిలి ఈ ఉత్తరం రాయాలనిపించేలా వుంది.

ఈ కథకు మొదటి బహుమతి ఇచ్చిన న్యాయ నిర్ణేతలు నిజంగా అభినందనీయులే.

— యం. మహదేవ్, గుంటూరు

22-03-91

సంచికలో 'ఆమె' కథ చాలా బాగుంది. ఎంతో కనువిప్పుగా వుంది. మళ్ళీ మళ్ళీ చదవాలని పిస్తుంది. ఈ వారం నుండి ప్రారంభమైన సీరియల్ 'శతఘ్ని' ఆసక్తికరంగా వుంది.

— గుండాబత్తిని ప్రేమ్‌బాబు, కావలి

5-4-91 సంచికలో పాఠకురాలు కె.సరళాదేవిగారి ఉత్తరం చదివాక వ్రాయకుండా వుండలేకపోతున్నాను. 'ఆమె' కథ అతి సామాన్యంగా కనిపించినా, రచయిత్రి శ్రీమతి సంధ్యా లక్ష్మణ్‌గారు అందులో అద్భుతమైన మానసిక విశ్లేషణను చిత్రీకరించారు. కనువిప్పు కలిగించే ఈ కథకి ప్రథమ బహుమతి రావటం అభినందనీయం. ఈ వారం కథలో 'ఆప్తే' కథ చాలా బాగుంది. అందరూ 'ఆనంద్' లాగా వుంటే ఈ సమాజంలో అసలు లంచగొండులు తయారవరు. రచయితకు అభినందనలు.

— శ్రీమతి వేదమణీ భాస్కర్, ఖాజీపేట

## ఆమె

తెలుగు కళా సమితి, న్యూజెర్సీ వారు నిర్వహించిన పోటీలో మొదటి బహుమతిగా ఎన్నికైన "సంధ్యా లక్ష్మణ్"గారి 'ఆమె' కథ మాకేమీ అర్థం కాలేదు. నచ్చలేదు కూడా.

— ఎస్.లక్ష్మీభవాని, కొమరాడ

సంధ్యాలక్ష్మణ్‌గారి బహుమతి పొందిన కథ 'ఆమె' కథలో. ఆమె మనోభావాలను చక్కగా వ్యక్తీకరించి, నిపుణంగా వారి ఆలోచనలకు అనుగుణంగా మంచి కథను చక్కగా రూపొందించారు. 'ఆమె'కి ఇంకో 116/- రూపాయలు ఇచ్చినా ఫర్వా లేదు.

—కత్తుల అశోక్‌కుమార్, నిజామాబాద్

## గోర్కి పాత్ర

5-4-91 సంచికలోని 'గోర్కిపాత్ర' కథ ఆ సంచికకు హైలైట్; కాదు కాదు... ఉగాది కథల పోటీలో గెలుపొందిన కథలన్నింటిలోనూ హైలైట్. ఇది నిజానికి ప్రథమ బహుమతి పొందదగిన రచన.

—ఏడిద కవీంద్ర, మామిడికుదురు

శ్రీ సి. నరసింహాచార్యులు గారి 'ప్రమోషన్' కథ మన సమాజానికి దర్పణం లాంటిది. గూండాలు చిన్న స్థాయి నుంచి మాఫియా గ్యాంగ్‌స్టర్‌ల స్థాయి వరకు ఎలా ఎదుగుతారో రచయిత బాగా వివరించారు. మన న్యాయ వ్యవస్థ నిస్సహాయంగా నిల్చుంటే ఇక ఇలాంటి ఎలిమెంట్లను అరికట్టే దెవరో అర్థం కావడం లేదు. రచయితకూ మీకూ నా ధన్యవాదాలు.

— నజీమా షహజాద్, గుంటూరు



న్యూజెర్సీ తెలుగు కళా సమితి 'ఉగాది' కథల పోటీలో ద్వితీయ బహుమతి (రూ.700/-) పొందిన 'ప్రమోషన్' కథా రచయిత పరిచయం

'ఆంధ్రజ్యోతి'లో కథ పడడం అంటేనే ఓ ఆనందం - సంతోషం - అందులో బహుమతి కూడా వచ్చిందంటే - అదో థ్రిల్! కాన్వొకేషన్‌లో డిగ్రీ పుచ్చుకున్నట్టే. ఇది మరువలేని ఓ అనుభూతి. ఈ అనుభూతిని కలుగజేసిన ఆంధ్రజ్యోతి వార పత్రిక వారికీ ముఖ్యంగా సంపాదకునకూ నా కృతజ్ఞతలు.

భవదీయ

— సి. నరసింహాచార్యులు

అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, మదనపల్లి



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# మృత్యువుతో పరిచయం

పి.వి.జి

చిరునవ్వులు మెరుపుతీగలు
మెరిసిన ముఖవర్చస్సులు
అమ్మకోసం వచ్చిన మృత్యువు
సాత్విక రూపంతో
సమీపించి ప్రశ్నించాడు
నీవెవ్వర వీమెకెవరవని
మొదటసారి పరిచయం
మృత్యువుతో పరిచయం.

ఆపాదమస్తిష్క మవలోకించి
నన్నెరుగని నాచుట్టమెవ్వడవని
నీవెవ్వర విచటికేల చేరితివని
నీసహచరు లెవరువారని
ఎదురడిగితి బెదిరిస్తూ.
"సత్యానికి మిత్రుడను
నిత్యం ఈలోకంలో
అంత్యదశను చేరినవారి
ఆత్మల కాటపట్టుగ నిలచి
అదివరకటి వాసనలనుంచి
పదిలముగా వేరుచేసి
పరమపదానికి దారిని
చూపించే వృత్తినాది.
వైద్యుల నిర్వచనములు
లోకస్థుల నమ్మకములు
వ్యాధులు, బాధలు
నిజానికి భ్రమలు.
దేహస్థిత పరమాత్మకు
దేహవిసర్జన సమయం
గుర్తుచేయుట కొచ్చిన
ధర్మదేవత భృత్యులు
తాత్కాలిక సమస్యల
తర్జన భర్జనలతో
వేచియున్నారు సహచరులు"

చెదరి బెదరిన మనస్సు నదిపి
ఎదుట నిలచిన దైవత్వమెరిగి
ధైర్యంతో మారుపలికాను
"ఎవరిచ్చారీ అధికారంనీకని".

"నన్నెదిరించి బెదిరించి ప్రశ్నలడిగే
ధైర్యం నీకిచ్చిన నీలోని పరమాత్మే
నాలోనిలబడి పలకించే అధికారం.
భృత్యులు తెచ్చిన సమాచారం
గ్రహించని నీతల్లి అహంకారం
అంతరాత్మ కందనీయక
వ్యాధిగ్రస్త దేహంలో
జీవాత్మని బంధించింది.
అహంకారపు అజ్ఞానానికి
ధర్మదేవత ఆజ్ఞలకి
కాలపరిమితిలేని యుద్ధం.
ఇద్దరూ వారసులే పరమాత్మకి
వారిమధ్య వితండవాదం
నేనుపరిష్కరింలేని సమస్య.
ఓంకార అహంకారాలు
దేహస్థిత రోదసిలో
ధ్వని ప్రతిధ్వనుల వలె
పరస్పరం గుర్తెరిగి
సమన్వయమయే వరకు
మనకీ నిరీక్షణ తప్పదు.
నీలాగే నేనూను
ఆఖరిక్షణం కొరకు
వేచియున్నానీమెవద్ద"
నిస్సహాయత ప్రకటించాడు
ధర్మదేవుని మిత్రుడు.

అహంకార మెవ్వరని
అమ్మకెవరు ఇచ్చిరని
అడిగా అమాయకప్రశ్న!

"నిర్వికార ఓంకారానికి
ప్రత్యేకత కల్పించి
ఏకత్వపు జడత్వానికి
వైవిధ్యపు చైతన్యమిచ్చి

నువ్వునేను, అమ్మబొమ్మ
దేవుడు దెయ్యం, మృత్యువు భృత్యుడు
మాయలెన్నో కల్పించి
లోకానికి సృష్టి నిచ్చి
మనందరికొక స్వంత ఆత్మ
అంటకట్టి బ్రతుకిచ్చిన
పరమాత్మదే ఈఘనకార్యం.
నీతనువున కాధారమై వెలసిన
నీతల్లి భౌతిక పర్వం
గతించిన చరిత్రలో కలిసి
భగవంతుని కలలో కలియును.
నీలోకపు మర్యాదలతో
నీమాతకు నమస్కరింపుము.
నీకిది మరియొక అధ్యాయం
ఆమెకు శాశ్వతాధ్యాయం"

కార్తికమున ప్రవేశించిన
నవగ్రహ బంధుకోటి
నతనమస్కులై నిలబడిరి.

"ఇకనామె నేను చూచెదను
ఆదిశక్తి సాక్షాత్కారం
నేనిచ్చిన వరమామెకు
నీ హృదయపు లోతులలో
వెలిగి మెలుగు దివ్యశక్తి
నీకిచ్చిన సృజన శక్తి
నీవిచ్చెడు తుదిపుష్పం...."

మృత్యువు ధోరణి సాగింది.
మరొక శబ్దతరంగం సోకింది.
"మాటలేక పడియున్న నన్ను
మాట్లాడించుటకొచ్చావు
చూపులేక వాలియున్న నన్ను
చూసి పలకరించ దలిచావు.
జడత్వమున బంధితమయినా
నిన్ను గుర్తించుటకోసం
పంచమ ప్రాణమొకటి
మృత్యువును ధిక్కరించి నిలచింది
నీకున్న విజ్ఞానంతో
నీ అనురాగబంధం తెంచి
నన్నెరిగిన మన పరమాత్మకి
నీ వైరాగ్యం సమర్పించు
అదేనాకు ఆఖరి భిక్ష"

అమ్మను విడిచిన చైతన్యం
తిరిగివచ్చి పలుకరించదనే
వైద్యుల వృథాప్రవక్తలు
బాధించవు నన్నిక ఎపుడూ
మృత్యువు తన ధోరణి మాని
నామనసును గ్రహించాడు.
అవకాశం పసిగట్టి
మృత్యుదేవుని నిస్సహాయతకి
పరిష్కార మార్గంగా
ఉపాయం సాధించాను
"నాజీవిత పరిమాణమెరిగి
నాకోసం వచ్చినపుడు
నా అహంకార మణగదొక్కి
నీతో నేనే మాట్లాడతా
నీ కర్తవ్యం నిర్విఘ్నంగా
నెరవేరే బాధ్యత నాది
ఈనాటి మనపరిచయం
ఆనాడు మరిచిపోకు
నీ భృత్యులు, కింకరులు
వ్యాధులు, బాధలు
నా దేహం చేరకుండా
మరొక పనిలో పెట్టు"

మరొక సారి పరికించాడు
భుజంమీద చెయివేశాడు
"అహంకారమడ్డురాని
జీవితమార్గసూత్రం
ఎరిగినట్లు కనిపిస్తావు
ఆ రహస్యం నాకుచెప్పు
లోకమంత చాటించెద"

చిరునగవు మెరుపుతీగ
